ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 16.04.2026 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశ నిర్ణయాధికార ప్రక్రియలో మహిళలు యాభై శాతం భాగస్వాములు కావాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపునిచ్చారు.

2. డీలిమిటేషన్ తో ఏ రాష్ట్రానికి అన్యాయం జరగదని, తమకు ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాలనే భేదం లేదని ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్పష్టం చేశారు.

3. ప్రతి ఒక్కరూ ఇతర భాషలను నేర్చుకోవాలని, అయితే సొంత మాతృభాషను ఎప్పటికీ మరచిపోకూడదని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు.

4. తెలంగాణతో సహా మధ్యప్రదేశ్, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో రాబోయే రెండు రోజుల పాటు తీవ్రమైన వడగాల్పులు వీస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది.

**LS-PM NARI SHAKTI**

దేశ నిర్ణయాధికార ప్రక్రియలో మహిళలు యాభై శాతం భాగస్వాములు కావాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపునిచ్చారు. నారీ శక్తి వందన్ అధినియంకు సంబంధించిన మూడు కీలక బిల్లులపై లోక్‌సభలో జరిగిన చర్చలో పాల్గొన్న మోదీ, దేశాభివృద్ధిలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని, విధాన రూపకల్పనలో వారికి తగిన ప్రాతినిధ్యం కల్పించడం అవసరమని స్పష్టం చేశారు.

**బైట్ ... PM-WOMEN-RESERVATION**

131వ రాజ్యాంగ సవరణ బిల్లు-2026, నియోజకవర్గాల పునర్విభజన బిల్లు-2026, కేంద్రపాలిత ప్రాంతాల చట్టాల సవరణ బిల్లుల గురించి ప్రధానమంత్రి ప్రస్తావించారు. ఈ చారిత్రక చట్టానికి రాజకీయ రంగు పులమవద్దని ప్రతిపక్షాలకు విజ్ఞప్తి చేస్తూ, ఇది యావత్ దేశానికి, భారత ప్రజాస్వామ్యానికి ఎంతో మేలు చేస్తుందని వివరించారు. ఈ చట్టాన్ని వ్యతిరేకించే వారు భవిష్యత్తులో తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

**బైట్ ... PM-MODI-ON-OPPOSITION**

దేశ భవిష్యత్తును, దిశను నిర్దేశించడంలో ఈ బిల్లులు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయని మోదీ ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధి చెందిన భారత్ అంటే కేవలం మౌలిక సదుపాయాలు, రైల్వేలు లేదా ఆర్థిక సూచీలు మాత్రమే కాదని, మహిళల సమాన భాగస్వామ్యం కూడా అభివృద్ధికి అసలైన కొలమానమని చెప్పారు. దేశాభివృద్ధి ప్రస్థానంలో మహిళల భాగస్వామ్యం లేనిదే పరిపూర్ణ అభివృద్ధి సాధ్యం కాదని మోదీ స్పష్టం చేశారు.

డీలిమిటేషన్ తో ఏ రాష్ట్రానికి అన్యాయం జరగదని, తమకు ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాలనే భేదం లేదని ప్రధానమంత్రి స్పష్టం చేశారు.

అంతకుముందు, కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ బిల్లును ప్రవేశపెడుతూ, మహిళా రిజర్వేషన్ల అమలు కోసం లోక్‌సభ స్థానాల సంఖ్యను 50 శాతం పెంచి మొత్తం 815కి చేర్చాలని ప్రతిపాదించారు. ఇందులో 272 స్థానాలు మహిళలకు రిజర్వ్ చేయబడ్డాయని తెలిపారు.

**ARJUN-MEGHWAL**

చర్చలో పాల్గొన్న అఖిలేష్ యాదవ్, గౌరవ్ గొగోయ్ బిల్లుపై పలు సూచనలు చేయగా, టీడీపీ నేత బైరెడ్డి శబరి, బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య ఈ బిల్లును చారిత్రక ఘట్టంగా అభివర్ణించారు.

NSD

**BJP PRESIDENT RAMCHANDER RAO**

నియోజకవర్గాల పునర్విభజన అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలు నిరాధారమైనవని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు విమర్శించారు. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆయన... కేరళ కంటే తెలంగాణలో జనాభా ఎక్కువగా ఉన్నప్పటికీ, ఇక్కడ ఎంపీ సీట్ల సంఖ్య తక్కువగా ఉందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఉత్తర, దక్షిణ భారతదేశం మధ్య ప్రాంతీయ విభేదాలను సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తోందని ఆరోపించారు. మహిళా రిజర్వేషన్ల విషయంలో కూడా కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని విమర్శించారు.

DESK

**ECI - EVM, VVPAT**

తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో జరిగే మొదటి దశ అసెంబ్లీ ఎన్నికల కోసం EVM లు, VVPAT లను సిద్ధం చేసే ప్రక్రియను భారత ఎన్నికల సంఘం ఈరోజు ప్రారంభించింది. ఏప్రిల్ 23వ తేదీన పోలింగ్ జరగనున్న నియోజకవర్గాల్లో ఈ ప్రక్రియ కొనసాగుతోందని ఎన్నికల కమిషన్ వెల్లడించింది. అభ్యర్థులు, వారి అధికారిక ప్రతినిధులు, జనరల్ అబ్జర్వర్ల సమక్షంలో ఈ యంత్రాలను సిద్ధం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

NSD

**SC-EC-WB**

పశ్చిమ బెంగాల్ ఎన్నికల నేపథ్యంలో వెయ్యి మందికి పైగా అధికారులను బదిలీ చేస్తూ ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టి వేసింది. రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం మధ్య విశ్వాసం కొరవడటం వల్లే ఇటువంటి పరిస్థితులు తలెత్తుతున్నాయని కోర్టు అభిప్రాయపడింది. అయితే, ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో పరిపాలనాపరమైన మార్పులు చేసే ముందు ఎన్నికల సంఘం తప్పనిసరిగా సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాన్ని సంప్రదించాలా లేదా అనే అంశంపై భవిష్యత్తులో విచారణ జరిపి నిర్ణయం తీసుకుంటామని న్యాయస్థానం వెల్లడించింది.

NSD

## PRESIDENT SEVAGRAM

ప్రతి ఒక్కరూ ఇతర భాషలను నేర్చుకోవాలని, అయితే సొంత మాతృభాషను ఎప్పటికీ మరచిపోకూడదని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు. మహారాష్ట్రలోని వార్ధాలో జరిగిన మహాత్మా గాంధీ అంతర్జాతీయ హిందీ విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో ముర్ము పాల్గొన్నారు. భారతీయ భాషలే దేశాభివృద్ధికి పునాది అని, నూతన విద్యా విధానం ద్వారా దేశం సరైన దిశలో పయనిస్తోందని అభిప్రాయపడ్డారు. విద్యార్థులు భారతీయ జ్ఞాన వ్యవస్థను పునరుద్ధరించాలని, మాతృభాషకు గౌరవం ఇవ్వాలని ఆమె కోరారు. అంతకుముందు రాష్ట్రపతి వార్ధా లోని సేవాగ్రామ్ ఆశ్రమాన్ని సందర్శించి మహాత్మా గాంధీకి నివాళులర్పించారు.

NSD

## SOUTH KOREA PREZ VISIT

దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యుంగ్ ఈనెల 19 నుండి 21 వరకు భారత్ లో పర్యటిస్తారు. అధ్యక్షుడితో పాటు ప్రథమ మహిళ కిమ్ హీ క్యుంగ్, మంత్రులు, ఉన్నతాధికారులు, వ్యాపార వేత్తలతో కూడిన ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం భారత్‌కు రానుంది. లీ జే మ్యుంగ్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత భారత్ లో పర్యటించడం ఇదే తొలిసారి. ఈ పర్యటనలో భాగంగా ఆయన ప్రధానమంత్రి నరేంద్రమోదీతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. ఈ చర్చల్లో ప్రధానంగా ఓడల నిర్మాణం, వాణిజ్యం, పెట్టుబడులు, AI, సెమీకండక్టర్లు, సాంకేతిక రంగాలలో సహకారంపై ఇరు దేశాధినేతలు దృష్టి సారిస్తారు. పర్యటనలో భాగంగా అధ్యక్షుడు లీ జే మ్యుంగ్ - రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తో సమావేశమవుతారు.

NSD

### IMD- WEATHER

తెలంగాణతో సహా మధ్యప్రదేశ్, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో రాబోయే రెండు రోజుల పాటు తీవ్రమైన వడగాల్పులు వీస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. తెలంగాణలోని పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉండడంతో ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. కోస్తాంధ్ర, గుజరాత్ రాష్ట్రాల్లో తేమతో కూడిన వాతావరణం ఉంటుందని ఆ

శాఖ పేర్కొంది. ఈశాన్య రాష్ట్రాలైన అస్సాం, మేఘాలయాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది.

NSD

**IPL**

ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా ముంబైలోని వాంఖడే స్టేడియంలో ఈరోజు రాత్రి 7 గంటల 30 నిమిషాలకు జరిగే మ్యాచ్ లో ముంబై ఇండియన్స్, పంజాబ్ కింగ్స్ తో తలపడుతుంది.

**NSD**

**MANDAVIYA-WADA WORKSHOP**

అంతర్జాతీయ స్థాయిలో డోపింగ్ రహిత క్రీడలను ప్రోత్సహించేందుకు భారత్ కట్టుబడి ఉందని కేంద్ర క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ స్పష్టం చేశారు. న్యూఢిల్లీలో జరిగిన ప్రపంచ యాంటీ డోపింగ్ ఏజెన్సీ కాన్ఫరెన్స్ లో ప్రసంగిస్తూ మంత్రి... ప్రభుత్వం క్రీడల్లో పారదర్శకత కోసం అనేక సంస్కరణలు చేపట్టిందని వెల్లడించారు.

NSD

**SANJIO::RZ EPP 16.04.2026**

**LS-PM NARI SHAKTI**

Prime Minister Narendra Modi has emphasised that fifty per cent of the country's population should be made a part of decision-making process. He said, Nari Shakti is playing an instrumental role in the development of the country, and giving them due representation in the policy-making is the need of the hour. Mr Modi made the remarks in the Lok Sabha today during the discussion on the three key bills related to the Constitutional Amendments to the Nari Shakti Vandan Adhiniyam. The bills are Constitution (One Hundred and Thirty-First Amendment) Bill, 2026, and the Delimitation Bill, 2026, and the Union Territories Laws (Amendment) Bill, 2026

The Prime Minister appealed to the opposition parties not to give this historic legislation a political colour, as it will be beneficial for all and for the democracy of the country. He said, those who will oppose this legislation now will face the consequences in the future. Mr. Modi said, this will play a crucial role in shaping the direction and future of the country. He stressed that a developed India is not limited only to infrastructure, railways, or economic indicators, but also requires the equal participation of women. He said, the government wants the spirit of 'Sabka Saath, Sabka Vikas' in policymaking.

Participating in the discussion, Samajwadi Party MP Akhilesh Yadav said that his party supports women's reservation. However, he questioned the government to bring such important legislation in a hasty manner. He said that the Women's Reservation Bill should be introduced only after the completion of the latest census drive. Telugu Desam Party leader Dr Byreddy Shabari has said that women today are ready to lead the nation from the grassroots to the national level. She thanked Prime Minister Narendra Modi for bringing this important legislation, which is aimed at enhancing women's participation in governance.

Earlier in the day, Union Law Minister Arjun Meghwal introduced the Constitution (One Hundred and Thirty-First Amendment) Bill, 2026, and the Delimitation Bill, 2026 in the Lok Sabha today. Home Minister Amit Shah introduced the Union Territories Laws (Amendment) Bill, 2026 in the House. Introducing the Bills, Law Minister Arjun Ram Meghwal termed the day as historic saying the government is working to give political justice to women. He said the Constitution (One Hundred and Thirty-First Amendment) Bill, 2026, will ensure equality for women. Quoting Dr BR Ambedkar, Mr Meghwal stressed that the progress of a community is measured by the degree of progress which women have achieved. The Law Minister said that to implement a uniform and legally consistent distribution of reserved seats for women across the country, it would be necessary to increase the total number of seats in the Lok Sabha by 50 per cent over the current strength. He added that with such an increase, the new strength of the Lok Sabha would be 815 members. He said that out of these, 272 seats would be reserved for women, which comes in addition to the existing allocation.

The Law Minister said that the results of Census 2027 are not expected to be available before the end of 2027 or the beginning of 2028. He informed that, therefore, the 2011 Census will be used for the readjustment or division of territorial constituencies and for the allocation of seats for Scheduled Castes and Scheduled Tribes. Mr Meghwal said the Narendra Modi government has brought a number of schemes for the economic and social upliftment of women. He cited MUDRA Yojana, Lakhpati Didis and Sukanya Samridhhi Yojana as among the schemes brought by the government.

Initiating the discussion, Congress MP Gaurav Gogoi said his party is in favour of women's reservation, but it should be simplified and not linked with delimitation. He said the reservation should be based on the existing 543 seats in the Lok Sabha. He alleged that the government is creating unnecessary delays in implementing the women's reservation and urged the

government to bring it into force immediately. Mr Gogoi reiterated that Congress has consistently supported women's reservation. He highlighted that senior Congress leader Sonia Gandhi had earlier made a similar demand in Parliament, emphasizing reservation for women.

Tejasvi Surya of BJP said that today is a historic day as the women of the country, who have been waiting for nearly four decades, are now set to receive their due share. He said, by introducing three new bills, the Narendra Modi government is fast-tracking the Women's Reservation bills. Mr Surya said, the move is being seen as a significant step towards opening a new chapter in India's development journey. He emphasised that, for the first time, the Nari Shakti of the country will receive vocal, visible, credible, and tangible representation in the nation-building process.

The discussion is underway.

<><><> **BHUPENDRA/ DIPENDRA/ ANAND/ SANJEEV/ 1549**

**NEELAM:: KAMINI DP-I 16.04.2026**

**PRESIDENT SEVAGRAM**

The President Droupadi Murmu today said that, everybody should learn the other languages but should not forget own mother tongue. One should always keep the own language at the forefront. President Murmu was speaking while addressing the 6th Convocation Ceremony of Mahatma Gandhi International Hindi University in Wardha, Maharashtra today.

Stressing upon importance of Indian languages in nation building, the President said that, We must build a strong, self-reliant, and developed India and this is possible only upon the bedrock of Indian languages. She said that ,powered by numerous initiatives-including the 'National Education Policy'-our country is advancing in the right direction.

Highlighting the role of Mahatma Gandhi Hindi Anrashtriya Vishwavidyalaya in promoting of Hindi language, President Murmu said, this university should propagate Hindi language literature along with Indian language and international literature also. She Urged the students to respect the Indian language and to restablish Indian knowledge system. She also informed that it was the same place Wardha where Rashtrabhasha Prachar Samiti was established by Mahatma Gandhi ,Netaji Subhash Chandra Bose and dand Kaka Kalelkar. Prior to Convocation ceremony, the President visited Sevagram Ashram in Wardha this morning. **<><><>**

**DHANANJAY WANKHEDE/WARDHA/MAIL/1333**

**SANJIO EP-I 16.04.2026**

**ECI - EVM, VVPAT**

Election Commission (ECI) has begun the Commissioning of Electronic Voting Machines (EVMs) and Voter Verifiable Paper Audit Trail (VVPATs) from today for Assembly elections in Tamil Nadu and West Bengal, Phase I. According to the Commission, the process is being carried out in constituencies going to polls on the 23rd of April, in the presence of candidates, their authorized representatives, and general observers. It added that the Commissioning will be followed by a mock poll of one thousand votes in 5 percent of the EVMs randomly selected by the candidates, allowing candidates to also register the mock polls themselves.

Before commissioning, EVMs were allotted to their respective polling stations through a 2-stage randomization process through the EVM management System. In the first stage, EVMs were randomly allocated from District level warehouses to the Assembly Constituencies, while in the second stage, EVMs were randomly allocated from the AC level to the polling station level. ECI said that the First Randomization was done through EVM Management System by the DEOs in the presence of the representatives of National and State Recognized Political Parties, while second randomization was completed through EVM Management System by the Returning Officers in the presence of contesting candidates, their agents and General Observers. Constituency-wise lists of first randomized EVMs and VVPATs were shared with the representatives of all National and State Recognized Political Parties at the respective district headquarters. The list has also been shared with all the contesting candidates. The commission informed that the total number of polling stations in Tamil Nadu is 75 thousand 64, while in the first phase, 44 thousand 378 stations are going to polls in West Bengal on April 23rd.

**<><>PRIYA/ROHAN/1734**

**SANJIO EP I 16.04.2026**

**SOUTH KOREA PREZ VISIT**

President of South Korea Lee Jae Myung will pay a state visit to India from 19th to 21st April. He will be accompanied by First Lady Kim Hea Kyung and a high-level delegation comprising Ministers, senior officials and business

leaders. This will be President Lee's first visit to India.

External Affairs Ministry said in a statement that during the visit, President Lee Jae Myung will hold discussions with Prime Minister Narendra Modi on strengthening bilateral cooperation across a wide spectrum of areas. These include shipbuilding, trade, investments, AI, semiconductors, critical and emerging technologies, people-to-people connect and cultural exchanges. They will also exchange views on regional and global issues of mutual interest. Prime Minister will host a lunch in honour of the visiting dignitary. President Lee Jae Myung will also hold discussions with President Droupadi Murmu. External Affairs Minister Dr. S. Jaishankar will call on the visiting dignitary. India and South Korea share a multifaceted partnership rooted in ancient civilizational ties and shared values of democracy and rule of law. The visit underscores the shared aspiration of both countries to further strengthen the existing areas of cooperation while expanding collaboration in new and emerging areas of mutual interest.

**<><>Suparna/1816 hrs**

**SANJIO EP I 15.4.26**

**MEA-AUSTRIAN CHANCELLOR**

Secretary (West) in the Ministry of External Affairs Sibi George today said Austrian Chancellor Christian Stocker's visit to India is very substantive and productive and have helped set clear directions for India-Austria cooperation. Briefing media in New Delhi this afternoon, Secretary (West) said Austria has expertise in the tunneling and construction sector, renewable energy and clean technologies, which makes it a natural partner for India. He added that given Austria's expertise, India-Austria partnership will support government's flagship initiatives like Make in India, Digital India, Skill India and Startup India.

**(S/B SECRETARY WEST https://x.com/ians_india/status/2044713524241604999?s=20 )**

Mr George said that during their meeting today, Prime Minister Narendra Modi and Chancellor Stocker discussed all issues of concern on the recent developments in West Asia and other areas. On the issue of Ukraine conflict, He added both sides will continue to support efforts towards the achievement of a comprehensive, just and lasting peace in Ukraine through

dialogue and diplomacy based on the principles of the UN Charter and of international law. He said the two sides also discussed the recent developments in the West Asia region. He said they underscored the importance of dialogue and diplomacy in peacefully resolving issues, including the safe and unimpeded passage of maritime shipping.

**(S/B SECRETARY WEST https://x.com/ANI/status/2044715591085531379?s=20)**

**SUPARNA/1535 HRS**

**SANJIO EP-I 16.04.2026**

**MANDAVIYA-WADA WORKSHOP**

Union Minister of Youth Affairs and Sports, Dr Mansukh Mandaviya, today outlined India's strong commitment in conducting clean and fair sporting practices and global cooperation in combating doping worldwide. Addressing the inaugural ceremony of the Final Conference of the World Anti-Doping Agency's (WADA) Global Anti-Doping Intelligence and Investigations Network (GAIIN) in New Delhi, he said that India has undertaken proactive reforms for compliance, reflecting a genuine commitment towards the integrity of sports.

He informed that the National Anti-Doping Agency (NADA) has adopted a comprehensive, multi-layered approach to spread awareness through workshops, seminars, digital campaigns, and event-based learning. Special education modules have also been developed for athletes with disabilities under a universal design framework. Sharing progress in testing and enforcement, Dr. Mandaviya stated that India has expanded its anti-doping testing from around 4 thousand tests in 2019 to approximately 8 thousand tests in the past year. He also noted a significant decline in adverse analytical findings, from 5.6 percent in 2019 to less than 2 percent currently, reflecting the impact of sustained awareness and preventive efforts.

<><><>**PRIYA/ROHAN/1516 HRS**

**NEELAM DP-I 16.04.2026**

**IMD- WEATHER**

India Meteorological Department (IMD) has forecast heatwave conditions at places over East Madhya Pradesh, Vidarbha, North Interior Karnataka, Chhattisgarh, Telangana, West Madhya Pradesh, Odisha and Madhya Maharashtra for next two days. IMD said that hot and humid weather

is expected to prevail over Gangetic West Bengal, Odisha, Coastal Maharashtra, Coastal Andhra Pradesh, Gujarat, Tamil Nadu, Puducherry, Karaikal, Coastal Karnataka, Kerala and Mahe during the next three days.

Meanwhile, the Met Department has predicted heavy rainfall over Assam and Meghalaya tomorrow. Similar conditions are also expected over Arunachal Pradesh, Assam, Meghalaya, Nagaland, Manipur, Mizoram and Tripura on 18th of this month.

**<><>SAKLEN/ADITYA/1333 HRS**